# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

VC NEWS

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ శుక్రవారం 11 ఏప్రిల్ 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 261

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## వాలంతరిని పునరుద్ధరిస్తాం

**నీరు-భూ నిర్వహణ, శిక్షణ పరిశోధన సంస్థ (వాలంతరి)ను పునరుద్ధరిస్తామని సాగునీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.**

హైదరాబాద్: నీరు–భూ నిర్వహణ, శిక్షణ పరిశోధన సంస్థ (వాలంతరి)ను పునరుద్ధరిస్తామని సాగునీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని వాలంతరి సంస్థను గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులతో సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వం ఈ సంస్థను నిర్లక్ష్యం చేసిందని ఆక్షేపించారు. రైతులకు, గ్రామీణ యువతకు వాలంతరిలో శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అన్ని శాఖలు ఈ సంస్థను ఉపయోగించుకునే విధంగా లేఖలు రాస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నెల 14న సాగునీటిపారుదల శాఖలో 224 మంది ఏఈలు, 199 మంది జూనియర్ సాంకేతిక అధికారులకు ఈ కేంద్రంలో నియామక పత్రాలు అందించనున్నారని చెప్పారు. ఈ సంస్థ భూములు ఆక్రమణలకు గురయ్యాయని తెలుసుకుని.. విచారణకు ఆదేశించారు. కార్యక్రమంలో

మహబూబాబాద్ ఎంపీ బలరాంనాయక్, వాలంతరి డైరెక్టర్ జనరల్ అనిత పాల్గొన్నారు.



# ఒక్కొక్కరిదీ ఒక్కో బ్రాండ్

**దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని, అందుకే ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అనేది మా బ్రాండ్ అని, నిరుద్యోగుల్లో సాంకేతిక నైపుణ్యంలో శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ-ని ఏర్పాటు-చేసుకున్నామన్నారు.**

**యంగ్ ఇండియా నా బ్రాండ్**

**సైనిక స్కూల్ తరహాలో పోలీస్ స్కూల్**

**విద్యారంగాన్ని పటిష్టం చేయడమే లక్ష్యం**

**యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు శకుస్థాపనలో రేవంత్**

హైదరాబాద్: ఒక్కొక్కరికి ఒక బ్రాండ్ ఇమేజ్ ఉంటుందని...తన బ్రాండ్ యంగ్ ఇండియా అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఇది ప్రతీ పోలీస్ సిబ్బందికి అత్యంత ముఖ్యమైనదని, ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా, మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఆనాడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సారథ్యంలో దేశంలో యూనివర్సిటీలకు పునాదులు పడ్డాయని, నెహ్రూ దార్శనికతతోనే మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే స్థాయికి చేరిందన్నారు. దేశ చరిత్రలో ఎంతో మంది ప్రధానులు, ముఖ్యమంత్రులు అయ్యారని, కానీ అందులో కొద్ది మంది మాత్రమే చరిత్రలో గుర్తుండి పోయారని అన్నారు. ఆ కొద్దిమంది తీసుకున్న నిర్ణయాలు చరిత్రను మలుపు తిప్పాయని, ముఖ్యమంత్రుల్లో ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉందని చెప్పుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి

మిగతా 2లో




# మరో మూడ్రోజుల పాటు ఉరుములతో వర్షం

**హైదరాబాద్‌లోపలు చోట్ల ఈదురుగాలుల వర్షం**

**అప్రమత్తంగా ఉండాలని జిహెచ్ఎంసి సూచన**

# కాంగ్రెస్ అంటేనే కబ్జాలు....కక్షసాధింపులు

**నత్తనడకన పనులు సాగుతున్నాయన్న కెటిఆర్**

హైదరాబాద్: ఎస్ఆర్డీపీ పథకం కింద హైదరాబాద్‌లో చేపట్టిన పనులు 16 నెలల కాంగ్రెస్ పాలనలో నత్తనడకన సాగుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పూర్తయినవాటికి సున్నాలేసి రిబ్బన్ కటింగ్ చేశారు కానీ నిర్మాణంలో ఉన్నవాటి పురోగతిని సమీక్షించకుండా గాలికి వదిలేశాని మండిపడ్డారు. కాంగ్రెస్ అంటే కమిషన్లు దండుకోవడం, కబ్జాలు చేసుకోవడం, కక్ష తీర్చుకోవడమేనా అని ప్రశ్నించారు. హైడ్రా, మూసీ పేరుతో పేదల ఇండ్ల కూల్చివేతల

మీద ఉన్న శ్రద్ధ నిర్మాణాల మీద లేదా అని నిలదీశారు. అభివృద్ధి అంటే భూములను చెరబట్టడం, బుల్డోజర్లను ఉసిగొల్పడం కాదని ఎక్స్ వేదికగా దుయ్యబట్టారు. నాడు వాయువేగంతో ఎస్ఆర్డీపీ పథకం కింద ఫ్లై ఓవర్లు, అండర్ పాస్ బ్రిడ్జిలు



నిర్మించాం. కానీ 6 నెలల కాంగ్రెస్ పాలనలో నత్తనడకన సాగుతున్న పనులు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. ఫలక్ నుమా ఆర్వోబీని పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ప్రతిపక్షాల మీద అక్రమ కేసులు పెట్టి చంచల్ గూడా జైలుకు పంపే శ్రద్ధ దాని ముందున్న ఫ్లై ఓవర్ పూర్తి చేయడంపై లేదని మండిపడ్డారు. శిల్పా లేఅవుట్ వద్ద అంతర్జాతీయ విమానాశ్రయానికి కలిపే రెండో లెవెల్ వంతెనది అదే దుస్థితి ఉంది. శాస్త్రిపురం ఆర్వోబీ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పూర్తయిన వాటికి సున్నాలేసి రిబ్బన్ కటింగులు చేశారు. నిర్మాణంలో ఉన్న వాటి పురోగతిని సమీక్షించకుండా గాలికి వదిలేశారు. కాంగ్రెస్ అంటే కమిషన్లు దండుకోవడం, కబ్జాలు చేసుకోవడం, కక్ష తీర్చుకోవడమేనా ? ?హైడ్రా, మూసీ పేరుతో పేదల ఇండ్ల కూల్చివేతల మీద ఉన్న శ్రద్ధ నిర్మాణాల మీద లేదా! ?అభివృద్ధి అంటే భూములను చెరబట్టడం, బుల్డోజర్ లను ఉసిగొల్పడం కాదు!‘ అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.



# పిల్లల భద్రతపై దృష్టి సారించాలి

**రాష్ట్రంలో పిల్లల విక్రయాలు, బాల్యవివాహాలు, నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న దత్తతలపై శిశు సంక్షేమాధికారులు దృష్టిపెట్టాలని మంత్రి సీతక్క సూచించారు.**

హైదరాబాద్: రాష్ట్రంలో పిల్లల విక్రయాలు, బాల్యవివాహాలు, నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న దత్తతలపై శిశు సంక్షేమాధికారులు దృష్టిపెట్టాలని మంత్రి సీతక్క సూచించారు. జిల్లా సంక్షేమాధికారులతో మే మొదటి వారంలో చింతన్‌శివిర్ నిర్వహిస్తామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు అందించే సరకుల్లో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బడిబాట తరహాలో గ్రామాల్లో చిన్నారుల్ని గుర్తించి కేంద్రాల్లో చేర్పించాలని, అధికారులు వారానికి మూడు అంగన్‌వాడీ కేంద్రాల్ని సందర్శించాలని ఆదేశించారు. గురువారం శిశు సంక్షేమశాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, కమిషనర్ కాంతివెస్లీతో కలిసి జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. “చిన్నారులు లేరని సాకులు చెబుతూ 313 కేంద్రాలు తెరవలేదు. అలాంటి అంగన్‌వాడీ కేంద్రాలను డిమాండ్ ఉన్న ప్రాంతాలకు తరలించాలి. రాష్ట్రంలో 30 అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలు లేరు. 198 కేంద్రాల్లో ఐదుగురు, 586 కేంద్రాల్లో పది మందిలోపు చిన్నారులున్నారు. ప్రతి కేంద్రంలో కనీసం 20 మంది ఉండేలా చూడాలి. కందిపప్పు కొనుగోలులో ఈ–టెండర్ విధానాన్ని పాటించాలన్న ఆదేశాలను పట్టించుకోని అధికారులపై చర్యలు తీసుకుంటాం” అని మంత్రి పేర్కొన్నారు.



# కంచగచ్చిబౌలి భూములను పరిశీలించిన కేంద్ర కమిటీ

**ప్రభుత్వ అధికారలతో సాధికారిక కమిటీ భేటీ నివేదిక సమర్పించిన ప్రభుత్వం**

హైదరాబాద్: నగరంలోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో పర్యావరణ, అటవీ శాఖల కేంద్ర సాధికారిక కమిటీతో తెలంగాణ ప్రభుత్వ అధికారులు భేటీ అయ్యారు. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని పరిశీలించేందుకు కేంద్ర సాధికారిక కమిటీ హైదరాబాద్‌కు వచ్చింది. క్షేత్రస్థాయిలో

పరిశీలన చేసింది. గచ్చిబౌలి భూముల వ్యవహారంలో గురువారం కమిటీ వరుస సమావేశాలు నిర్వహించింది. ఉదయం భూములను సందర్శించిన కమిటీ క్షేత్రస్థాయిలో పరిస్థితులపై వివరాలను తెలుసుకుంది. అనంతరం ఎంసీహెచ్ఆర్‌డీలో విద్యార్థి సంఘాల నేతలతో భేటీ అయి.. వివరాలు సేకరించింది. అనంతరం అధికారులతో భేటీ అయింది. దాదాపు 3 గంటలపాటు ప్రభుత్వ అధికారులతో కమిటీ భేటీ అయింది. సీఎస్ శాంతకుమారి, పరిశ్రమల శాఖ కార్యదర్శి, టీ–జీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, డీజీపీ జితేందర్, న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు సమావేశానికి హాజరయ్యారు. 400 ఎకరాల భూమికి సంబంధించిన రికార్డులు, ప్రభుత్వ విధివిధానాలు, ఈ క్రమంలో చోటుచేసుకున్న పరిణామాలపై పూర్తి వివరాలతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కమిటీ–కి నివేదిక సమర్పించారు. తాజ్ కృష్ణలో భారాస నేతలతో భేటీ అయింది. మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు నేతృత్వంలోని బృందం ఈ వ్యవహారంపై కమిటీకి నివేదిక ఇచ్చింది. హెచ్‌సీయూ పాలకవర్గం, భాజపా ఎంపీలతోనూ భేటీ అయిన కమిటీ–.. భూముల అంశంపై సమగ్ర వివరాలు తీసుకుంది.

టీ–జీఐఐసీ ఈ భూములను చదును చేపట్టిన నేపథ్యంలో.. సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. దీనిపై క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నివేదిక అందజేయాలని కమిటీకి సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే బుధవారం సెంట్రల్ ఎంపవర్ కమిటీ–

ఛైర్మన్ సిద్ధాంత దాస్, మరో ఇద్దరు సభ్యులు హైదరాబాద్‌కు వచ్చారు.

వీరు కంచ గచ్చిబౌలి భూముల్లో పరిశీలన జరిపి.. వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేసి సుప్రీంకోర్టుకు నివేదిక అందించనున్నారు.

# చెట్లను నరికివేస్తే చర్యలేవీ

**జింకలు చనిపోయినా పట్టించుకోరా**

**కంచెగచ్ఛిబౌలి భూములపై నివేదిక ఇచ్చాం**

**మీడియా సమావేశంలో హరీష్ రావు వెల్లడి**







## మాజీ ఎమ్మెల్యే షకీల్ అరెస్ట్

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఘటన




## తెలంగాణలో ఎవరు అడ్డుకున్నా బిజెపిదే అధికారం

రేవంత్ రెడ్డి సహకారంతోనే అధికారం చేపడతాం

బిజెపి ఎంపి ధర్మపురి అర్వింద్ సంచలన కామెంట్స్

వేగుచుక్క

# చెట్లను నరికివేస్తే చర్యలేవీ

హైదరాబాద్,: చెట్ల నరికివేత విషయంలో పేద రైతుకు ఒక న్యాయం, రేవంత్ రెడ్డికి ఒక న్యాయం ఉంటదా.. అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. తాజ్‌కృష్ణ హోటల్‌లో సెంట్రల్ ఎన్విరాన్‌మెంట్ అడ్వైజర్ కమిటీకి కంచ గచ్చిబౌలి భూములపై ఫిర్యాదును ఇచ్చిన అనంతరం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. కంచ గచ్చిబౌలిలో రాష్ట్ర ప్రభుత్వం నియమ నిబంధనలు ఉల్లంఘించి పండుగ రోజుల్లో, సెలవు దినాల్లో అడవుల విధ్వంసానికి వన్యప్రాణుల విధ్వంసానికి పాల్పడిన తీరును సెంట్రల్ ఎన్విరాన్‌మెంట్ అడ్వైజర్ కమిటీకి వివరించామని అన్నారు. ఈ రాష్ట్రంలో అడవుల విధ్వంసం, వన్య ప్రాణుల పట్ల ఎంత దారుణంగా వ్యవహరిస్తున్నదో పూర్తిగా ఆధారాలతో సహా కమిటీకి అందజేశాం. కమిటీ కొన్ని ప్రశ్నలు వేస్తే వాటికి కూడా వివరంగా సమాధానం ఇచ్చామని హరీశ్‌రావు తెలిపారు. ఒక పేద రైతు తన పొలంలో ఉన్న చింత చెట్టునో, వేప చెట్టును నరికేస్తే ఎమ్మార్వో, ఎస్ఐ వచ్చి కేసులు పెడుతుంటారు. లక్షల రూపాయాల పెనాల్టీ విధిస్తుంటారు. కంచ గచ్చిబౌలిలో వందలాది ఎకరాల్లో వేలాది చెట్లు- నరుకుతుంటే రెవెన్యూ, ఫారెస్టు డిపార్ట్‌మెంట్ ఏం చేస్తున్నదని ప్రశ్నించారు. పేద రైతుకు ఒక న్యాయం.. రేవంత్ రెడ్డికి ఒక న్యాయం ఉంటదా..అని హరీశ్‌రావు
పేర్కొన్నారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌తో పాటు- నగరంలో ఎక్కడైనా ఇల్లు కట్టాలంటే.. వాల్టా చట్ట ప్రకారం.. గ్రామీణ ప్రాంతాల్లో అయితే రూ. 50, పట్టణ ప్రాంతాల్లో అయితే రూ. 100 చలాన్ కట్టి.. ఇల్లు కట్టాలని చెట్టు నరికేస్తున్నానని దరఖాస్తు చేయాలి. ఆ దరఖాస్తు పరిశీలించిన తర్వాత కమిటీ ఒక్కొక్క చెట్టుకు రూ. 450 డిపాజిట్ చేయమని చెబుతుంది. ఒక చెట్టు కొడితే రెండు చెట్లు- పెంచాలని సూచిస్తుంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం దరఖాస్తు పెట్టలేదు.. అటవీశాఖ అనుమతి తీసుకోలేదు.. అటవీ భూముల్లోనే కాదు.. సొంత పట్టా భూమి, ఇంటి నిర్మాణంలోనూ చెట్లు కొడితే అనుమతి తీసుకోవాల్సిందేనని చట్టం చెబుతుంది. లక్షల రూపాయాలు పెనాల్టీ వేస్తుంటారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం వేలాది చెట్లను నరికేస్తుంది. పోలీసుల రక్షణలో 50 బుల్డోజర్లు పెట్టి చెట్లను ఊచకోత కోశారు అని హరీశ్‌రావు తెలిపారు.ఒక్క జింకను చంపిన సల్మాన్‌ఖాన్‌ను జైల్లో వేశారు.. మరి మూడు జింకలను చంపిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై చర్యలేవీ అని హరీశ్‌రావు ప్రశ్నించారు. కంచ గచ్చిబౌలిలో మూడు జింకలు చనిపోయాయని ఆధారాలతో సహా బయటకు వచ్చాయి. గూడును చెదరగొట్టడంతో దిక్కులేక కుక్కల దాడిలో జింకలు చనిపోయాయి. సల్మాన్‌ను ఒక జింకను చంపితే జైల్లో వేశారు. మరి మూడు జింకల మరణానికి కారణమైన రేవంత్ రెడ్డిపై న్యాయపరమైన చర్య తీసుకోవాలి కదా.. అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# మరో మూడ్రోజుల పాటు ఉరుములతో వర్షం

**హైదరాబాద్:** హైదరాబాద్ నగరంలో గురువారం సాయంత్రం పలు చోట్ల వర్షం కురిసింది. ఉదయం నుంచే వాతావరణం చల్లబడగా.. సాయంత్రానికి వర్షం మొదలైంది రాజధాని హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. దీంతో గురువారం మధ్యాహ్నం నగరమంతా చల్లని వాతావరణం ఏర్పడింది. ఉక్కపోత నుంచి నగర ప్రజలకు ఉపశమనం కలిగింది. వారం రోజుల క్రితం వాన దంచికొట్టిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఉష్ణోగ్రతలు భారీగా నమోదు అయ్యాయి. మళ్లీ ఇవాళ కాస్త ఎండలు నెమ్మదించాయి. మియాపూర్, గచ్చిబౌలి ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. మేడ్చల్, గగిల్లాపూర్ తదితర ప్రాంతాల్లో చిరు జల్లులు పడ్డాయి. ఎస్ఆర్ నగర్, పంజాగుట్ట, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ పరిసర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రోడ్లు జలమయం అయ్యాయి. క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో వర్షాలు పడుతున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. హైదరాబాద్‌లో ఇవాళ తేలికపాటి నుంచి మోస్తరు జల్లులు కొనసాగే అవకాశం ఉందని వెల్లడించింది. నగరంలో రానున్న 48 గంటల పాటు- ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందని పేర్కొంది. ఇదిలావుంటే రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు- ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ, సూర్యాపేట, మహబూబా బాద్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వర్షం కురిసే సూచనలున్నాయని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఇప్పటికే ఎల్లో హెచ్చరికలు జారీచేసినట్లు తెలిపింది. కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉంది. పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వడగళ్ల వాన కురిసే అవకాశం ఉంది. మరికొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. వడగళ్ల వాన కురిసే సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. నగరంలోని పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడుతోంది. ఈ గాలి దుమారానికి పలు ప్రాంతాల్లోని భారీ వృక్షాలు విరిగిపడ్డాయి. ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జీహెచ్ఎంసీ హెచ్చరించింది. అలాగే భారీ వర్షాలు, ఈదరుగాలులు నేపథ్యంలో మాన్‌సూన్, డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేసినట్లు- వివరించింది. విపత్కర పరిస్థితులు ఎదురైతే.. వెంటనే జీహెచ్ఎంసీ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 040-2111-1111కు కాల్ చేయాలని నగర వాసులకు సూచించింది. ఆఫీసులు ముగిసిన తర్వాత ఇంటికి వెళ్లే వాహనదారులు చాలా జాగ్రత్తతో వెళ్లాలని అప్రమత్తం చేసింది. అలాగే కరెంట్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద నిలువ వద్దని ప్రజలకు తెలిపింది. ఐటీ- కారిడార్‌లోని ఉద్యోగాలు ఒకే సారి రోడ్లపైకి రావొద్దని నగర ట్రాఫిక్ పోలీసులు సూచించారు. ఓ వేళ మీరు వెళ్లే రహదారుల్లో భారీగా ట్రాఫిక్ ఉంటే.. 100కు కాల్ చేసి.. మీరు ఏ ప్రాంతంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో
ఉన్నారో చెబితే.. ఆ పీఎస్ పరిధిలోని పోలీసులు నిమిషాల్లో అక్కడి చేరుకొని.. ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తారని ట్రాఫిక్ విభాగం పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు.

# విశాఖ మేయర్ పీఠం పోరు

**విశాఖపట్టణం:** గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ రాజకీయాలు అనూహ్యమైన మలుపులు తిరుగుతున్నాయి. పోటాపోటీ క్యాంప్ లు నడుపుతున్న టీడీపీ, వైసీపీలు శిబిరాలను విదేశాలకు తరలించాయి. దీంతో మేయర్ హరి వెంకట కుమారి అవిశ్వాస పరీక్ష చుట్టూ ఉత్కంఠ రెట్టింపైంది. గ్రేటర్ మేయర్ పీఠంపై కన్నేసిన టీడీపీ నో కాన్ఫిడెన్స్ నోటీసులు ఇచ్చింది. ఈ మేరకు ఏప్రిల్ 19వ తేదీన ప్రత్యేక కౌన్సిల్ సమావేశం జరగనుంది. ఎక్స్ ఆఫీస్ లో కలిపి మ్యాజిక్ ఫిగర్ 74 కాగా.. గ్రేటర్‌లో బలాబలాలపై కూటమి, వైసీపీ ఎవరి లెక్కలు వాళ్లవి.. బీజేపీ, జనసేనతో కలిసి తమ బలం 61కి పెరిగిందని.. మేయర్ పదవి దక్కించుకోవడం ఖాయం అనే ధీమా టీడీపీలో కనిపిస్తోంది.. అయితే, ఈ నెంబర్ గేమ్ ను వైసీపీ పట్టించుకోవడం లేదు. ఎక్స్ ఆఫీషియోతో కలిపి తమ సంఖ్యా బలం 37గా లెక్కేసుకుని అవిశ్వాసం
వీగిపోవడం ఖాయం అనే అంచనాకు వచ్చింది. అటు-, కూటమి.. ఇటు వైసీపీ రెండు చాలా కాన్ఫిడెంట్ గా కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ముందుగానే తన కార్పొరేటర్లను బెంగుళూరు తరలించేసింది. సమయం దగ్గర పడుతున్న తరుణంలో అనూహ్యంగా శిబిరాన్ని శ్రీలంకకు మార్చేస్తోంది. అందరూ కాల్పోయినా కొంత మందిని షిఫ్ట్ చేయడం అనివార్యంగా భావించినట్టు- తెలిసింది. అదే సమయంలో వైసీపీలో గెలిచి ఇటీ-వలకూటమిలో చేరిన కార్పొరేటర్లతో సంప్రదింపులు జరుగుతున్నాయి. ప్రస్తుతం వున్న లెక్క ప్రకారం కూటమికి ఇద్దరు సభ్యులు అవసరం వుంది. దీంతో వైసీపీ పూర్తి స్థాయి వ్యూహం పన్ని అమలు చేస్తోంది.
మరోవైపు, సంఖ్యాబలం కాపాడుకోవడం ఇప్పుడు కూటమికి పెద్ద టాస్క్. దీంతో కొన్నిరోజులుగా భీమిలిలో నడుస్తున్న క్యాంప్ ను మలేషియాకు తరలించింది. తొలి ప్రయత్నంలో 26 మంది విదేశాలకు జంప్ అయ్యారు. నిజంగానే మేయర్ ను దించే సంఖ్యాబలం ఉంటే విదేశాల్లో శిబిరాలు ఎందుకో చెప్పాలని వైసీపీ ప్రశ్నిస్తోంది. మేయర్ పై అవిశ్వాసం ప్రకటించిన కూటమి.. ఇప్పుడు డిప్యూటీ- మేయర్ కు నోటీ-సులు ఇచ్చింది. డిప్యూటీ మేయర్ శ్రీధర్ ను తప్పించాలని భావిస్తుండగా.. జనసేన ఓటు కీలకంగా మారింది.. మొత్తం పార్టీకి 11మంది సభ్యులు ఉండగా.. క్యాంప్ రాజకీయాలు వద్దని హైకమాండ్ వారించినట్టు తెలిసింది. అయితే, మేయర్ పై అవిశ్వాసం ఆషామాషీ వ్యవహారం కాదని అర్థం కావడంతో అధికార, విపక్షాలు వ్యూహాలు రాటుదేలుతున్నాయి.

# ఒంటిమిట్ల కళ్యాణోత్సవానికి ఏర్పాట్లు పూర్తి



తిరుమల ఒంటిమిట్ట రామాలయంలో శనివారం జరగనున్న శ్రీసీతారాముల కల్యాణానికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇందుకోసం టిటిడి భారీగా ఏర్పాట్లు చేయడంతో పాటు, లడ్డూలను కూడా సిద్ధంచేసింది. ఈ మేరకు టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు తిరుమలలో సమీక్ష నిర్వహించారు. శనివారం సాయంత్రం 6 గంటలకు ప్రభుత్వం తరఫున సీఎం చంద్రబాబు పట్టు-వస్త్రాలు సమర్పించనున్నారు. కల్యాణ వేదిక ప్రాంగణంలోని 147 గ్యాలరీల్లో 60వేల మంది వీక్షించేలా ఏర్పాట్లు- చేశారు. ప్రతి గ్యాలరీలో పారామెడికల్, పోలీసులు, శ్రీవారి సేవలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. కల్యాణ వేదిక వద్ద తలంబ్రాల పంపిణీకి తొలిసారిగా 28 కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. భక్తులకు తలంబ్రాలు, లడ్డూ, కంకణం, అన్నప్రసాదాలు అందించనున్నారు. కాలినడకన వచ్చే భక్తుల కోసం 11 ప్రాంతాల్లో షెడ్లు ఏర్పాటు చేసినట్లు బీఆర్ నాయుడు తెలిపారు. షెడ్ల వద్ద పానకం, మజ్జిగ, చలివేంద్రం, కూలర్లు ఏర్పాటు చేశారు. ఆలయ సమీపంలో క్యూలైన్లలో వెళ్లే భక్తుల కోసం జర్మన్ షెడ్లు, సీతారాముల కల్యాణోత్సవం వీక్షించేలా 23 ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాట్లు- చేశారు. 2,500 మంది పోలీసులు, 400 మంది తితిదే విజిలెన్స్ సిబ్బందితో భద్రతా కల్పిస్తున్నారు. ఆలయ పరిసరాల్లో 130 సీసీ కెమెరాలు, 7 డ్రోన్లతో పర్యవేక్షిస్తామని తెలిపారు.

# ఒక్కొక్కరిదీ ఒక్కో బ్రాండ్




అన్నారు. రూ.2 కిలో బియ్యంతో ఎన్టీఆర్ ప్రతీ పేదవాడి మనసులో స్థానం సంపాదించుకున్నారని, హైదరాబాద్‌లో ఐటీని
అభివృద్ధి చేసి చంద్రబాబు నాయుడు ఒక బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారని ముఖ్యమంత్రి కొనియాడారు. రైతు బాంధవుడిగా ప్రజలు వైఎస్‌ను గుర్తుంచు కుంటారని, అలాగే ఇవాళ తాను క్రియేట్ చేసిన తన బ్రాండ్ 'యంగ్ ఇండియా' మహాత్ముడి స్ఫూర్తితో యంగ్ ఇండియా బ్రాండ్‌ను తెలంగాణలో క్రియేట్ చేసుకున్నామని అన్నారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని, అందుకే ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అనేది మా బ్రాండ్ అని, నిరుద్యోగుల్లో సాంకేతిక నైపుణ్యంలో శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ-ని ఏర్పాటు- చేసుకున్నామన్నారు. ఆనంద్ మహేంద్రను యూనివర్సిటీకి చైర్ పర్సన్‌గా నియమించుకున్నామని, ఇవాళ యూనివర్సిటీలో చేరిన ప్రతీ విద్యార్థికి ఉద్యోగ భద్రత ఉందని, దేశంలోనే ది బెస్ట్ యూనివర్సిటీగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వచ్చే ఒలంపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, అకాడమీని ఏర్పాటు- చేసుకోబోతున్నామని చెప్పారు. ప్రతీ నియోజక వర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామన్నారు. ప్రాథమిక స్థాయిలోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకోకపోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గుతుతోందని అన్నారు. ఒకటో తరగతి నుంచి ఉన్న ప్రభుత్వ స్కూల్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చి... ప్రీ-స్కూల్ విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. సైనిక్ స్కూల్‌కు ధీటుగా పోలీస్ స్కూల్‌ను తీర్చి దిద్దాలని.. ఇందుకు కావాల్సిన నిధులు ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. పోలీస్ స్కూల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యతని.. సామాజిక బాధ్యతగా ప్రైవేటు- కంపెనీలు పోలీస్ స్కూల్‌కు ఆర్థిక సాయం అందించాలని కోరారు. పోలీస్ స్కూల్ కోసం రూ.100 కోట్ల కార్పస్ ఫండ్ క్రియేట్ చేసుకోవాలని.. ఇందుకు అవసరమైన అనుమతులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొందరు తీసుకున్న నిర్ణయాలే చరిత్రలో నిలిచి పోతాయి.. ఎవరికి నచ్చినా నచ్చకపోయినా..
పీవీ సంస్కరణలు గుర్తించాల్సిందే.. అధికారులకు విజ్ఞప్తి.. మేము విధివిధానాలు సృష్టిస్తాం.. దాన్ని అమలు చేయాల్సింది మీరు.. నా బ్రాండ్ యంగ్ ఇండియా..అన్నారు. యంగ్ ఇండియా యూనివర్సిటీ ఏర్పాటు చేసుకుంటున్నాం.. ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉంటుంది.. నా బ్రాండ్ యంగ్ ఇండియా అని తెలిపారు. సౌత్ కొరియా ఒక చిన్న స్పోర్ట్స్ యూనివర్సిటీ దేశ ఖ్యాతిని పెంచింది.. ఇంత పెద్ద దేశంలో ఒలంపిక్స్ లో చిన్న మెడల్ కూడా రాలేదు.. ఇంజనీరింగ్ పట్టా తీసుకుని పోతే.. తల్లిదండ్రులకు సంతోషం.. ఉద్యోగాల కోసం కంపెనీలకు పోతే.. అప్లికేషన్ కూడా నింపలేని పరిస్థితి.. యంగ్ ఇండియా స్కూల్ యూనివర్సిటీనీ బెస్ట్ యూనివర్సిటీగా రూపొందిస్తాం.. రాజకీయ ఆలోచనలు చేయలేదు స్కిల్ యూనివర్సిటీలో.. సక్సెస్ ఉన్న కంపెనీలు ఇందులో భాగస్వామ్యం అయ్యాయి.. యంగ్ ఇండియా స్కూల్ యూనివర్సిటీలో చేరిన వాళ్ళకి 100 శాతంఉద్యోగాలు వచ్చాయి.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ-లో కూడా పెద్ద కంపెనీలు పోటీ- పడుతున్నాయి.. పోలీసులకు యంగ్ ఇండియా స్కూల్ అత్యంత ముఖ్యమైందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 16నెలలైనా బ్రాండ్ ఎందుకు సృష్టించుకోలేదని నన్ను కొందరు అడుగుతున్నారు. యంగ్ ఇండియాలో చదువు, ఉపాధే నా బ్రాండ్. కొందరు ఉద్యమ నేతలం, తెలంగాణ ప్రదాతలమని అనుకుంటున్నారు. దేశానికే దార్శనికుడు పీవీ నరసింహారావు. యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని స్థాపించాం. దేశ భవిష్యత్తు తరగతి గదిలో ఉంది. కేజీ టు- పీజీ వరకు నిధుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు రావు. యంగ్ఇండియా పోలీస్ స్కూల్‌కు రూ.100 కోట్లతో కార్పస్ ఫండ్‌ను సమకూర్చుకోవాలి. నిధుల విషయంలో ఇబ్బందులు లేకుండా
చూసుకోవాలని రేవంత్‌రెడ్డి తెలిపారు.
ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్స్ లో కనీస వసతులు లేవు.. ప్రతి నియోజక వర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నాం.. 25 ఎకరాల్లో స్కూల్.. ప్రతీ స్కూల్ కి 200 కోట్లు-.. విద్యా విధానంలో చిన్న గ్యాప్ ఉంది.. ప్రైవేటు- స్కూల్ లో విద్యార్థులు ఎక్కువ.. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యావంతులు.. కానీ ఇక్కడ చదివే పిల్లలు 18 లక్షల మందే చదువుతున్నారు.. నర్సరీ.. కూడా ప్రభుత్వ స్కూలులో ఏర్పాటు చేయాలని.. ప్లే స్కూల్ పెట్టాలని మా ఆలోచన.. త్వరలోనే అమలులోకి తెస్తాం.. సైనిక్ స్కూల్ తో మనం పోటీ- పడాలని అన్నారు.నేను ఉన్నంత కాలం మీకు నిధులు.. అనుమతులకు లోటు ఉండదని అన్నారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, కమిషనర్ సివి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ ఖచ్చితంగా మనదే అధికారం

**అమరావతి:** ఈసారి కచ్చితంగా మళ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది.. జగన్ 2.పాలనలో మీకు కావాలనుకుంటున్న విధంగా జగన్ ను చూస్తారంటూ ఉమ్మడి కర్నూలు జిల్లా నేతలతో మరోసారి వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. ఏపీ పాత బీహార్ లా తయారైందని సంచలన వ్యాఖ్యలు చేసిన ఆయన.. ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని ఆరోపించారు.. సూపర్ సిక్స్ హామీలను అమలు చేయలేని సీఎం చంద్రబాబు నాయుడు.. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారంటూ దుయ్యబట్టారు.. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఉమ్మడి కర్నూలు జిల్లా నేతలతో వైసీపీ అధినేత వైఎస్ జగన్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.. సమావేశానికి హాజరైన ఉమ్మడి కర్నూలు జిల్లాకు సంబంధించిన ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులు దిశా నిర్దేశం చేశారు. మంచి చేశాం కాబట్టే ఇవాళ వైసీపీ నేతలు గర్వంగా ప్రజల్లోకి వెళ్లగలుగుతున్నారని నేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. వైసీపీకి మొదటి బీజం కర్నూలు జిల్లా నల్లకాలువలోనే పడింది. కేవలం ఇచ్చిన మాటకోసం.. ఎందాకైనా వెళ్లామన్నారు. ఆ ప్రస్థానంలో వైసీపీ ఆవిర్భవించింది. బలమైన పార్టీగా ఎదిగింది. ఆరోజు నుంచి ఈరోజు వరకూ విలువలు, విశ్వసనీయతకు అర్థం చెప్పిన వైసీపీలో ఈ రెండింటిని చూసి తనతో పాటుగా అందరూ అడుగులో అడుగు వేశారన్నారు.. చంద్రబాబు మాటలను ప్రజలు నమ్మారు. ప్రతి ఇంటికీ తన మనుషులను చంద్రబాబు పంపాడు. కరపత్రాలు, బాండ్లు చంద్రబాబు పేరిట పంచారు. ప్రతి వర్గాన్నీ మోసం చేశారు. పదిశాతం ప్రజలు జగన్ చేశాడు కాబట్టి, చంద్రబాబుకూడా చేస్తాడని నమ్మారు కాబట్టే 50 శాతం నుంచి 40 శాతానికి వైసీపీ ఓటు షేరు తగ్గింది.. చంద్రబాబు వచ్చి 11 నెలలు అయిపోయింది. రెండు బడ్జెట్లు పెట్టిన చంద్రబాబు హామీలు నెరవేరుస్తాడని ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నా... హామీలు అమలు చేయాలంటే భయం వేస్తుందంటూ చంద్రబాబు రాష్ట్రానికున్న అప్పులపై అబద్ధాలు చెప్తున్నారన్నారు. ఏపీ పాత బీహార్ లా తయారైందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని ఆయన ఆరోపించారు.. వైసీపీ అన్నా.. వైసీపీ కార్యకర్త అన్నా కూడా చంద్రబాబుకు భయం. హామీల అమల్లో, పాలనలో ఘోరంగా ఆయన విఫలమయ్యారు. టీడీపీ కేడర్, నాయకులు ప్రజల దగ్గరకు వెళ్లే పరిస్థితి లేదు. ప్రజలకు దగ్గరకు వెళ్తే కచ్చితంగా నిలదీస్తారు. అందుకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు.. అవినీతి విచ్చలవిడిగా కొనసాగుతోంది. ప్రతి గ్రామంలోనూ మద్యం షాపులు, బెల్టుషాపులు యథేచ్ఛగా వెలిశాయి. పేకాట క్లబ్బులు, ఇసుక, మట్టి, మైనింగ్ మాఫియాలు నడుస్తున్నాయి. వ్యవస్థలన్నీ పూర్తిగా నాశనం అయిపోయాయి. చంద్రబాబు పాలనలో ఆరు నెలలు తిరక్కముందే ప్రజలకు తోడుగా మనం నిలబడాల్సిన పరిస్థితి వచ్చింది.. రామగిరి ఎంపీపీ ఉప ఎన్నికలో వైసీపీ 10కి 9 చోట్ల గెలిచింది.. అక్కడ గెలవాల్సింది వైసీపీ అయితే అక్కడ ఎన్నికను తారుమారు చేయడానికి ప్రయత్నించారు. కోర్టు ఆదేశాలతో ఎంపీటీసీలకు భద్రత ఇవ్వాల్సింది పోయి, పోలీసులే ఎంపీటీసీలను బెదిరించే కార్యక్రమాలు చేశారు. రామగిరి ఎస్సై, ఎంపీటీసీల వాహనం ఎక్కాడు. వీడియో కాల్‌లో ఎమ్మెల్యేతోనూ, ఎమ్మెల్యే కుమారుడితోనూ టీడీపీకి అనుకూలంగా ఓటేయమని బెదిరించారు. వైసీపీ పార్టీ ఎంపీటీ-సీలు ఎన్నిక సమయానికి వెళ్లకుండా అడ్డుకున్నారు. వేరే మండల కేంద్రానికి తీసుకెళ్లి బైండోవర్ చేసే కార్యక్రమం చేశారు. దీనికి వ్యతిరేకంగా ధర్నాచేస్తే పార్టీ జిల్లా అధ్యక్షురాలు మీద, ఇన్‌ఛార్జి మీద కేసులు పెట్టారు.

# మాజీ ఎమ్మెల్యే షకీల్ అరెస్ట్

హైదరాబాద్: బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో షకీల్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివిధ కేసుల్లో షకీల్ అరెస్ట్ వారెంట్ జారీ అయ్యింది. కొంతకాలంగా ఆయన దుబాయ్‌లోనే ఉంటున్నారు. అయితే షకీల్ తల్లి అనారోగ్యంతో కన్నుమూశారు. అంత్యక్రియల కోసం షకీల్ హైదరాబాద్‌కు వచ్చారు. మాజీ ఎమ్మెల్యే వస్తున్నట్లు తెలుసుకున్న పోలీసులు శంషాబాద్ విమానాశ్రయంలోనే ఆయనను అదుపులోకి తీసుకున్నారు. అయితే తల్లి అంత్యక్రియలకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే పోలీసులకు కోరారు. దీనికి పోలీసులు అంగీకరించారు. షకీల్ తల్లి అంత్యక్రియలు ముగిసిన వెంటనే ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకోనున్నారు. ఇప్పటికే పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసులో షకీల్‌ను పోలీసులు అరెస్ట్ చేయనున్నారు. ప్రజాభవన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం కేసులో పంజాగుట్ట పోలీసులను మేనేజ్ చేసి తన కుమారుడిని కేసు నుంచి తప్పించే ప్రయత్నం చేశారంటూ షకీల్‌పై గతంలోనే పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. దీంతో అతనిపై కూడా కేసు నమోదు అయ్యింది. కేసు నమోదు విషయం తెలిసిన షకీల్ ఇండియాకు రాకుండా దుబాయ్‌లోనే ఉండిపోయారు. ఇప్పుడు ఇండియాకు వచ్చాక ఎయిర్‌పోర్టు అధికారులు అదుపులోకి తీసుకుని హైదరాబాద్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే వారు అక్కడకు చేరుకుని షకీల్‌ను అరెస్ట్ చేశారు. అయితే తల్లి అంత్యక్రియల కోసం మాజీ ఎమ్మెల్యేకు అనుమతించారు పోలీసులు. సాయంత్రం షకీల్‌ను అదుపులోకి తీసుకుని పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌కు తరలించే అవకాశం ఉంది.

# తెలంగాణలో ఎవరు అడ్డుకున్నా బిజెపిదే అధికారం

హైదరాబాద్: తెలంగాణలో ఎవరు అడ్డుకున్నా బిజెపిదే అధికారం అని, రేవంత్ రెడ్డి సహకారంతోనే అధికారం చేపడతామని బిజెపి ఎంపి ధర్మపురి అర్వింద్ సంచలన కామెంట్స్ చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారం రావడం అనేది తమ పార్టీ నేతల చేతుల్లోనే ఉందని, నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ సంచలన కామెంట్స్ చేశారు. దీనికి రేవంత్ రెడ్డి సహకారం కూడా ఉంటుందని వ్యాఖ్యానించారు. గురువారం నాడు మీడియాతో మాట్లాడిన ఎంపీ అరవింద్.. రేవంత్ రెడ్డి.. కేసీఆర్ కంటే అత్యంత ప్రమాదకారి అని.. హైదరాబాద్‌ను బేస్‌మెంట్‌త సహా కూల్చివేయడం ఖాయం అని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాజకీయాలను చూస్తే తన చిన్నప్పుడు స్కూల్‌లో చదువుకున్న పాఠం గుర్తుకు వస్తోందన్నారు. రేవంత్ రెడ్డి పద్ధతి, పనితీరు ఇన్‌స్టిట్యూషన్స్ ఆర్ నాట్ కరప్ట్ ఇండివిజువల్స్ కరప్ట్ అన్న విధంగా ఉందంటూ విమర్శలు గుప్పించారు. ఈ సూత్రం సీఎం రేవంత్ రెడ్డికి, తెలంగాణ బీజేపీకి సరిగ్గా వర్తిస్తుందన్నారు. తెలంగాణలో బీజేపీని అడ్డుకోవడం నీ వల్ల కాదు కదా.. నీ బాస్ రాహుల్ గాంధీ వల్ల కూడా కాదంటూ సీఎ రేవంత్ రెడ్డికి ఎంపీ అరవింద్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో బీజేపీని అడుగు పెట్టనివ్వము అన్నంత ఈజీగా కాదన్నారు. తన రెండు అడుగులు చాలు.. తెలంగాణలో బీజేపీ ఉందని చెప్పడానికి అని వ్యాఖ్యానించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాడమనే అంశం తమ పార్టీ నేతల చేతిలోనే ఉందన్న ఎంపీ.. ఇందుకు రేవంత్ రెడ్డి సహకారం కూడా ఉంటుందని వ్యాఖ్యానించారు. కేటీఆర్‌కు ఉన్న దమ్ము ధైర్యం నీకు లేదా అంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఎంపీ ప్రశ్నించారు. నిన్ను జైల్లో వేసిన వారిని ఎందుకు జైలుకు పంపలేకపోతున్నావ్ అంటూ సీఎం రేవంత్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు.ముఖ్యమంత్రికి రోషం, పౌరుషం లేదంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పైనా ఎంపీ అరవింద్ విరుచుకుపడ్డారు. కేటీఆర్ ఓ బచ్చా అని.. అతను ఏం మాట్లాడుతాడో అతనికే తెలియదని వ్యాఖ్యానించారు. హెచ్‌సీయూ భూములన కబ్జా చేసిన బీజేపీ ఎంపీ ఎవరో దమ్ముంటే బయటపెట్టాలని కేటీఆర్‌కు ఎంపీ ధర్మపురి అరవింద్ సవాల్ విసిరారు.

# తెలంగాణ పల్లెలకు చేరువగా ఇంటర్నెట్

హైదరాబాద్: ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సౌకర్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని,
ఐటిశాఖ మంత్రిశ్రీధార్ బాబు అన్నారు. చివరి గ్రామం, చివరి ఇంటి వరకు ఫైబర్ కనెక్టివిటీ చేర్చే పనిలో ఉన్నామని చెప్పారు. పేద, మధ్యతరగతి, పెద్ద తరగతి ప్రజలందరికీ సమానంగా సేవలు అందించాలన్నదే మా ధ్యేయం అని అన్నారు. ఫింగర్‌టిప్‌లో సమాచారం ఉండేలా సాంకేతిక వనరులు అందిస్తున్నాం. ఇవన్నీ అతి తక్కువ ధరకు అందించేందుకు ప్రయత్నిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం వచ్చే ఆరు నెలల్లో పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానుందని అన్నారు. ఇప్పటికే నాలుగు గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్ట్ విజయవంతంగా నడుస్తోంది. అక్కడ ప్రజలు ఎంతో హర్షిస్తున్నారని చెప్పారు. ప్రతి ఇంటిలో స్మార్ట్ టీవీ ద్వారా టెలిఫోన్, కంప్యూటర్ సదుపాయాలు లభించేలా తయారు చేస్తున్నారని, ఇది విద్య, సమాచారం పరంగా ప్రజలకు చాలా ఉపయోగకరంగా మారనుందని వివరించారు. ఇప్పటివరకు దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా 43,000 కిలోమీటర్ల ఫైబర్ నెట్‌వర్క్ ఏర్పాటు- చేస్తున్నాం. ఇది దేశంలోనే అతిపెద్ద ప్రాజెక్ట్‌గా నిలవనుందని మంత్రి చెప్పారు. అంతేకాకుండా.. '2013లో ÷ఖఆ ప్రభుత్వం ఇ÷ూకర ద్వారా గ్రామాల్లో ఫైబర్ నెట్‌వర్క్ ఇవ్వాలని ప్రారంభించింది. రాష్ట్ర విభజన తరువాత గత ప్రభుత్వం దీన్ని కొనసాగించింది. ఇప్పుడు మేము దీనిని పూర్తిగా పూర్తి చేయబోతున్నాం. మా ప్రభుత్వానికి సంవత్సరం నాలుగు నెలలు పూర్తవుతున్న ఈ సమయంలో, మిగిలిన 40 శాతం పనులు పూర్తి చేశాం. మిగిలినవన్నీ సమయానుకూలంగా పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.

# బోర్గం(పి) హైస్కూల్ "భూమికబ్జా" పై పిడిఎస్ యు ఆగ్రహం.

**కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలనీ డిమాండ్.**

**మోపాల్ ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్ రూరల్, ఏప్రిల్ 10:**




బోర్గం(పి) హైస్కూల్ "భూమికబ్జా" పై పిడిఎస్ యు ఆగ్రహం వ్యక్తం చేసింది. కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మోపాల్ ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి, నిరసన తెలిపారు. అనంతరం ఎమ్మార్వో కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పిడిఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ, బోర్గం(పి)లో ఉన్న ప్రభుత్వ హైస్కూల్ స్థలం సర్వే 586/1 586/2 లో ఉన్న 1 ఎకరం 21 గుంటల భూమి కొందరు కబ్జా చేశారని, గతంలో కబ్జాకు గురైన స్థలంలో ఎమ్మార్వో పేరుతో.. ప్రభుత్వ స్థలం ఎవరైనా ఆక్రమించినచొ చట్టరీత్యా శిక్ష అర్హులని బోర్డు పెట్టడం జరిగిందని, బోర్డు తొలగించి మళ్లీ కబ్జా చేశారని అన్నారు. ప్రభుత్వం హైడ్రా పేరుతో ప్రభుత్వ స్థలాలను కాపాడుతుందని విశ్వాసం ప్రజల్లో ఉందని, కావున హైస్కూల్ స్థలం మరియు ప్రభుత్వ స్థలంను సర్వే మరియు విచారణ జరిపి స్థలాన్ని ప్రభుత్వ హైస్కూల్ క్రీడా ప్రాంగణానికి లేదా ఇతర అవసరాలకు వాడాలని, కబ్జా చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు.

**అధికార పార్టీ నేత లీలలు... ప్రభుత్వ నిధులతో సొంత రోడ్డు నిర్మాణం.**

అధికార పార్టీ నేత గతంలో సొంత ఫంక్షన్ హాల్ (భూమారెడ్డి కన్వెన్షన్)కు ప్రభుత్వ నిధులతో సొంత రోడ్డు నిర్మాణం చేసుకున్నారని, కావున భూమారెడ్డి కన్వెన్షన్ యాజమాన్యంపై చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ స్థలాలు కబ్జా చేసినా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు బండమీద నర్సయ్య పిడిఎస్ యూ నాయకులు ప్రిన్స్, హుస్సేన్, సాయి కిరణ్, నాందేవ్, రాహుల్, అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.

# అమృత్ 2 పనులను త్వరతగతిన పూర్తి చేయాలి.

**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ ఆదేశం.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, ఏప్రిల్ 10**



: అమృత్ 2 పనులను త్వరతగతిన పూర్తి చేయాలనీ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ అధికారులను ఆదేశించారు. సుభాష్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ప్రజా ఆరోగ్యశాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వల నుండి నగర కార్పొరేషన్ కి అమృత్ -2 కింద జరుగుతున్నా అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి 162 కోట్లు, వాటర్ సప్లై 217 కోట్ల మంజూరు అయినా పనులపై చర్చించారు. నగరంలో 150 మాన్ హెూల్స్ పునః నిర్మాణం చేసినట్లు అలాగే 45 కొత్తవి నిర్మాణం చేసినట్లు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఒక కిలోమీటర్ పైప్ లైన్ వేసినట్లు అలాగే వాటర్ సప్లై కొరకు రెండు కొత్త వాటర్ ట్యాంక్ నిర్మాణానికి పనులు జరుగుతున్నట్లు అధికారులు ఎమ్మెల్యేకి నివేదిక ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వర్షాకాలన్నీ దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలేత్తకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు త్వరత గతిన పూర్తి చేయాలనీ పనులు నాణ్యతతో పూర్తి చేయాలనీ అధికారులకు సూచించారు. వేసవి కాలంలో నగర వాసులు మంచినీటికి ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా తగు చర్యలు తీసుకోవాలని మంచినీటి ట్యాంక్ లు నాలా సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. సీసీ రోడ్ల నిర్మాణ పనులు నాణ్యతతో వేగవంతం చేసి వేసవిలోగ పూర్తి చేసి ప్రజా ఉపయోగంలో తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఈ తిరుపతి, డిఈ నగేష్ రెడ్డి, మేఘ ఇంజినీర్ యువరాజ్, ఏఈ వాణి, సుకుమార్, సాయి చంద్, శివ కృష్ణ పాల్గొన్నారు.

# విప్లవశక్తిగా "జార్జిరెడ్డి" నేటికి జీవిస్తున్నాడు.

**పౌర హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆల్గోట్ రవీందర్.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, ఏప్రిల్ 10:**




ఉస్మానియా యూనివర్సిటీలో 53 ఏళ్ల క్రితం జార్జిరెడ్డిని మతోన్మాదులు దొంగ చాటుగా దాడి చేసి చంపినప్పటికీ విప్లవశక్తిగా నేటికి జీవిస్తున్నాడని పౌర హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆల్గోట్ రవీందర్ అన్నారు. జార్జిరెడ్డి స్పూర్తితో విద్యార్థులు సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. పిడిఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నగరంలోని నాగారం ప్రభుత్వ డైట్ కళాశాలలో గురువారం భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి మరియు హైదరాబాద్ చేగువేరా కామ్రేడ్ జార్జి రెడ్డి వర్ధంతి సభా నిర్వహించారు. సభా అధ్యక్షతగా పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్, ముందుగా డాక్టర్ బిఆర్. అంబేద్కర్, కామ్రేడ్ జార్జి రెడ్డి ఫోటోలకు పూలదండలు వేసి, మౌనం పాటించి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య వక్తగా హాజరైన పౌర హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆల్గోట్ రవీందర్ మాట్లాడుతూ, జీనా హైతో మర్నా సీఖో, కదం కదం పర్ లడ్ నా సీఖో" అంటూ నినదించి, శాస్త్రీయ భావజాలంతో మతోన్మాద చీకటిని తొలగించడానికి నిప్పురవ్వగా వెలిగిన జార్జిరెడ్డి విద్యార్థుల స్ఫూర్తి కెరటంలా నిలిచారన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఏప్రిల్ 14, 1972న 32కత్తి పోటులతో మతోన్మాద చేతిలో జార్జ్ రెడ్డి అమరులై నేటికి 53ఏళ్లు గడుస్తున్నా జార్జి ఇంకా మన మధ్య సజీవ జ్ఞాపకంగా, విప్లవశక్తిగా జీవిస్తున్నాడన్నారు. ప్రజలను కుల మతాలుగా చీల్చి, కరుడుగట్టిన హిందుత్వాన్ని ప్రచారం చేయడం కోసం, విద్యా కార్పొరేటీకరణ చేస్తూ , జాతీయ విద్యావిధానం అనే ముసుగు ధరించి కార్పొరేట్లకు దోచిపెట్టే విధానమే నేడు కేంద్రం ప్రభుత్వం అధికారం చెలాయిస్తుండటాన్ని మనం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అసామాన్య త్యాగాలతో జార్జి వారసత్వాన్ని కొనసాగిస్తున్న ప్రగతీశీల విప్లవ విద్యార్థి శక్తులు శాస్త్రీయ విద్యావిధానాన్ని సాధించే లక్ష్యంగా పోరాటాలు ముందుకు తీసుకు పోవడం కోసం విద్యార్థులు కంకణబద్ధులు కావాలన్నారు.

ప్రభుత్వ యూనివర్శిటీలను ప్రభుత్వ విద్యా విధానంను ధ్వంసం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. విద్యా సంస్థలలో మత, బావజలానికి కల్లోలాలకు, వ్యతిరేకంగా విద్యార్థులు జార్జ్ స్పూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో స్త్రీలపై దళితులపై మైనార్టీలపై వెనుకబడిన తరగతుల ప్రజలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. మనువాదాన్ని కాల్చిన మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలిపారు. దేశంలో మతోన్మాద, అశాస్త్రీయ భావాజాలన్నీ అడ్డుకునే విధంగా విద్యార్థులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జార్జి రెడ్డి జీవిత త్యాగాల చరిత్రలను చదివి ఉద్యమించాల్సిందిగా పిలుపునిచ్చారు. ఏ మనుస్మృతికి వ్యతిరేకంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పోరాడిండో అదే మనువాదం ఈరోజు విచ్చలవిడిగా దేశంలో విలయతాండవం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. సుధాకర్, నాయకులు సృజన్, డైట్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ సంజీవ్, కళాశాల అధ్యాపకులు అరవింద్, భాస్కర స్వామి, పద్మనాభం, వెంకటేశ్వరరావు, శంకర్, రవి లతో విద్యార్థి నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచడం అభినందనీయం.

**నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య.**

**పాల్గొన్న "సత్యశోధక్" ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, ఏప్రిల్ 10:**




సిరికొండలోని సత్యశోధక్ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి అబాకాస్, వేదిక్ మ్యాథ్ పోటీ పరీక్షలలో ప్రతిభ కనబరచడం అభినందనీయమని, చిన్నప్పటి నుండియే పోటీ పరీక్షలలో పాల్గొంటు విషయ పరిజ్ఞానాన్ని, సృజనాత్మకతను పెంపొందించుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య అన్నారు. విశ్వం ఎడ్యుటెక్ స్కూల్ లాబ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి ఛాంపియన్ షిప్ నగదు బహుమతులు, బెస్ట్ పర్ ఫార్మెర్ మరియు రైజింగ్ స్టార్స్ అవార్డులు సాధించిన సత్యశోధక్ విద్యార్థులను నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య గురువారం తన కార్యాలయంలో అభినందించారు. జాతీయ స్థాయి అబాకస్ లో యన్. కార్తీక, టి. శివాని, వి. సాధ్వి, యన్. అవంతిక, కె. అనన్య పటేల్, వేదిక్ మ్యాథ్ లో టి.నిహాల్, కె.హర్షిత్, టి. రోహిత్ లకు ప్రత్యేక జ్ఞాపికలను, ప్రశంస పత్రాలను అందించి ప్రశంశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ ప్రొఫెసర్ల అరెస్టులపై నిరసన.

**- టియు దక్షిణ ప్రాంగణం బంద్.**

**వేగుచుక్క న్యూస్, బిక్నూర్, ఏప్రిల్ 10**




: హైదరాబాద్ లోకాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల అరెస్టును వ్యతిరేకిస్తూ గురువారం టీయూ దక్షిణ ప్రాంగణం బంద్ పాటించారు. విశ్వవిద్యాలయాల కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యల గురించి, జీవో నెంబర్ 21 తో భవిష్యత్తు ఆందోళనకరంగా మారుతుందని తమ సమస్య వివరించడానికి వెళ్లిన కాంట్రాక్ట్ అద్యాపకులను అరెస్టు చేయడాన్ని వారు తప్పు పట్టారు. ఆందోళన కార్యక్రమానికి తెలంగాణ విశ్వవిద్యాలయ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ మరియు విద్యార్థులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయాల కోఆర్డినేషన్ కమిటీ నాయకులు డాక్టర్ ఎస్ నారాయణ మాట్లాడుతూ, తమను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సమస్యలు పరిష్కరించి ఆదుకుంటుంది అనుకుంటే తమను బలవంతపు అరెస్టులను చేయించి, గృహనిర్బంధం చేయడం, మహిళా అధ్యాపకుల పట్ల దురుసుగా ప్రవర్తించడం బాధ కలిగించిందన్నారు. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో విశ్వవిద్యాలయాల అధ్యాపకులను అరెస్టు చేయడాన్నీ చీకటి దినముగా భావిస్తున్నామన్నారు. ప్రభుత్వం వెంటనే ఇప్పటికైనా తమ సమస్యలు పరిష్కరించాలని, విశ్వవిద్యాలయాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించి బేసిక్ పే మరియు హెచ్ ఆర్ ప్లస్ డిఏతో పాటు 3శాతం ఇంక్రిమెంట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తాము గత 15 నుండి 20 సంవత్సరాలుగా సంవత్సరాలుగా విశ్వవిద్యాలయాల అభివృద్ధికి, తమ సర్వస్వాన్ని అంకితం చేసామని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన రెగ్యులరైజేషన్ లేదా ఉద్యోగ భద్రతతో కూడిన సెవెంత్ పిఆర్సి ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్స్ డా. యాలాద్రి, డాక్టర్ సునీత, డాక్టర్ ర మాదేవి, డాక్టర్ నర్సయ్య, అసిస్టెంట్ పి ఆర్ ఓ డాక్టర్ సరిత, డాక్టర్ నిరంజన్, శ్రీకాంత్, దిలీప్ మరియు పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ అధ్యాపకులు, డాక్టర్ ఇంద్రకరణ్ రెడ్డి ,పోతన్న, శ్రీకాంత్, కనకయ్య, కిషన్, సునీల్ వివిధ డిపార్ట్మెంట్ల విద్యార్థులు మరియు అధ్యాపకులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

# డిగ్రీ, పీజీ విద్యార్థులకు "అపార్ఐడి" తప్పనిసరి.

**- టియు రిజిస్ట్రార్ ఎం. యాదగిరి.**

**వేగుచుక్క న్యూస్, డిచ్ పల్లి, ఏప్రిల్ 10**



డిగ్రీ, పీజీ విద్యార్థులకు "అపార్ఐడి" తప్పనిసరిగా కేటాయించాలని టియు రిజిస్ట్రార్ ఎం. యాదగిరి అన్నారు. తెలంగాణ విశ్వవిద్యాలయంలో అనుబంధ కళాశాల ప్రిన్సిపల్స్ కరస్పాండెంట్ లతో గురువారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన రిజిస్ట్రార్ ఆచార్య యం. యాదగిరి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం డిగ్రీ మరియు పీజీ విద్యార్థులకు ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ నెంబర్ ( అపార్ ఐడి )ఉండాలన్నారు. ఈ నెంబరు భవిష్యత్తులో విద్యార్థులు కంపెనీలకు మరియు ప్రభుత్వ రంగ సంస్థలలో ఉపాధి, ఉద్యోగిత పొందినప్పుడు విద్యార్హతల ధ్రువీకరించుకొనుటకు ఉపయోగపడుతుందన్నారు. విదేశీ విద్యనభ్యసించే విద్యార్థులకు ఇది ప్రధాన ధ్రువీకరణ పత్రంగా ఉపయోగపడుతుందన్నారు. అన్ని కళాశాలలో ఈ వేగవంతం చేసి ఈనెల 19 లోపు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల ప్రిన్సిపల్స్, కరస్పాండెంట్లు తోపాటు కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్, ఆచార్యకే సంపత్ కుమార్, ఎన్ ఇపి కోఆర్డినేటర్ డాక్టర్ వాసం చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# చేయూత"తో జీవితాలను మార్చుకోవాలి.

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, ఏప్రిల్ 10**



వివిధ పరిస్థితుల కారణంగా సమాజంలో దుర్భర స్థితిలో జీవనాలు వెళ్లదీస్తున్న వారికి తోడ్పాటుగా నిలిచేలా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తరపున అందిస్తున్న చేయూతను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని గౌరవప్రదమైన జీవనాలు వెళ్లదీయాలని జిల్లా సెషన్స్ జడ్జి సునీత కుంచాల హితవు పలికారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మినీ మోడ్యూల్ క్యాంపు నిర్వహించారు. దాతల సహకారంతో పలువురికి కుట్టు మెషీన్లు, ప్రభుత్వ బాలికల పాఠశాలలు, డిచ్పల్లి మానవతా సదన్, కస్తూర్బా విద్యాలయాలకు సానిటరీ నాప్కిన్ వెండింగ్ మెషీన్లు పంపిణీ చేశారు. లేబర్ డిపార్ట్మెంట్ తరపున అసంఘటిత రంగ కార్మికులకు గుర్తింపు కార్డులను, మెప్మా ఆధ్వర్యంలో 21 స్వయం సహాయక సంఘాలకు రూ. 2.50 కోట్ల విలువ గల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును అందజేశారు. జిల్లా జడ్జితో పాటు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తదితరులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి సునీత కుంచాల మాట్లాడుతూ, ట్రాన్స్ జెండర్లు, సెక్స్ వర్కర్లు, అసంఘటితరంగ కార్మికులు వంటి వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపర్చి, సమాజంలోని పేదరిక నిర్మూలనకు పాటుపడాలనే జాతీయ న్యాయ సేవా సంస్థ లక్ష్యానికి అనుగుణంగా డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో ఈ మోడ్యూల్ క్యాంపు ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇదివరకు కూడా విద్యార్థినులు, యువతులకు స్వీయ రక్షణలో శిక్షణ కార్యక్రమాలను, పలువురికి అవుట్ సోర్సింగ్ పద్ధతిన ఉద్యోగాలను కల్పించామని, అనాధ బాలికలను దత్తత తీసుకుని కార్పొరేట్ విద్య సంస్థలలో చదివించడం జరుగుతోందని, డ్రగ్స్, మత్తు పదార్థాల పట్ల విద్యార్థులకు అవగాహన వంటి అనేక కార్యక్రమాలు నిర్వహించామని గుర్తు చేశారు. ఏకకాలంలో 14 వేల మంది విద్యార్థినులు, యువతులకు కరాటే శిక్షణ కార్యక్రమం నిర్వహించడం ద్వారా ఇండియా బుక్ అఫ్ రికార్డ్స్ లో నమోదయ్యిందని హర్షం వెలిబుచ్చారు.

**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ,**

ఎంతగానో పని ఒత్తిడితో కూడుకుని ఉండే విధుల్లో కొనసాగుతున్నప్పటికీ జిల్లా జడ్జి విస్తృత స్థాయిలో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో గొప్ప విషయమని అన్నారు.

**పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య మాట్లాడుతూ,**

పేదరికం అంటే కేవలం ఆర్థికపరమైనది మాత్రమే కాదని, అందాల్సిన సేవలు అందకపోవడం, విద్య, వైద్య సేవలకు దూరంగా ఉండడం వంటివి కూడా పేదరికంగానే పరిగణించబడతాయని అన్నారు. ఎవరికి వారు తమ హక్కుల గురించి అవగాహన కలిగి ఉన్నప్పుడే, వాటిని పరిపూర్ణంగా పొందేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. ఏదైనా విషయంలో హక్కులకు భంగం కలిగితే వాటి కోసం వివిధ మార్గాలలో కృషి చేయవచ్చని సూచించారు. ఈ సందర్భంగా కుట్టు మెషీన్లు, సానిటరీ నాప్కిన్ వెండింగ్ మెషీన్లు సమకూర్చిన దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పద్మావతి, హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యుడు రాజేందర్ రెడ్డి, నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్, వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా జడ్జి సునీత కుంచాల హితవు.**
**డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో మినీ మోడ్యూల్ క్యాంపు.**
**దాతల సహకారంతో కుట్టు మెషీన్లు, సానిటరీ నాప్కిన్ వెండింగ్ మెషీన్లు పంపిణీ.**
**పాల్గొన్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, సీ.పీ సాయి చైతన్య.**

# అనుమానస్పద స్థితిలో బాల కార్మికులు మృతి.


**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, ఏప్రిల్ 10:**





జిల్లా కేంద్రం సమీపంలోనీ కల్లుబట్టిలో పనిచేస్తున్న బాల కార్మికులు అనుమానాస్పదంగా మృతి చెందారు. ఈ సంఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. కామారెడ్డి మండలం క్యాసంపల్లి తాండ కు చెందిన తేజావత్ సాయికుమార్ (15), భూక్య సురేష్(14) లు ముత్యంపేట కల్లుబట్టిలో బాల కార్మికులుగా పనిచేస్తున్నారు. మూడు రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిన బాలురు తిరిగి రాలేదు. గురువారం ఉదయం రాఘవపూర్ గ్రామంలోని చెరువులో సాయికుమార్, సురేష్ ల మృతదేహాలు బయట పడ్డాయి. బాలుర కుటుంబ సభ్యులు తమ పిల్లల మృతి పై సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. దేవునిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

**మూడు రోజుల క్రితం ఇంటినుంచి ఇద్దరు అదృశ్యం.**
**రాఘవపూర్ చెరువులో విగత జీవులుగా లభ్యం.**



తన 16 ఏళ్ల కెరీర్‌పై రకుల్ ప్రీత్ సింగ్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. జీవితంలో ఎన్ని ఒడుదొడుకులు ఉన్నా ముందుకు సాగాలన్నారు. టాలీవుడ్, బాలీవుడ్ ప్రేక్షకులను అలరిస్తున్న ఈ నటి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడం కోసం ఎంతో కష్టపడినట్లు చెప్పారు. "ఈ ఇండస్ట్రీలో జయాపజయాలు సహజం. అవి జీవితంలోనూ భాగమే. కెరీర్‌లో స్థిరపడే కొద్దీ మార్పులు వస్తాయి.

## ఎంత బిజీగా ఉంటే అంత ప్రశాంతంగా ఉంటా..

ఎన్ని కష్టాలు వచ్చినా తిరిగి రెట్టింపు ఉత్సాహంతో ముందుకు సాగాలి. మనపై మనకు నమ్మకం ఉంటే ఏదైనా సాధ్యమవుతుంది.

నా విషయానికొస్తే.. నేను ఎంత బిజీగా ఉంటే అంత ప్రశాంతంగా ఉంటాను. వరుస షూటింగ్ షెడ్యూల్స్ ఉన్నప్పుడు ఒత్తిడిగా అనిపించదు. షూటింగ్స్ లేనప్పుడు విరామ సమయాల్లో తీవ్ర ఒత్తిడికి గురవుతాను. ప్రతిరోజూ వర్క్‌కు వెళ్లడం, కెమెరాను ఎదుర్కోవడం నా జీవితంలో భాగమయ్యాయి. ఈ దినచర్యే నన్ను ఉన్నత స్థానానికి తీసుకువెళ్తుంది. ఎప్పటికీ ఇదే కొనసాగాలని కోరుకుంటున్నా" అని రకుల్ అన్నారు.



## అందుకే ఓపిక పట్టండి

### 'ది రాజాసాబ్' విడుదలపై మారుతి

ప్రభాస్ హీరోగా మారుతి తెరకెక్కిస్తున్న చిత్రం 'ది రాజాసాబ్' . ఈ సినిమా కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే మూవీ రిలీజ్ గురించి ఓ ఫ్యాన్.. సోషల్ మీడియా వేదికగా దర్శకుడిని స్పష్టత కోరాడు. "కావాల్సినంత సమయం తీసుకోండి. అవుట్‌పుట్‌పై మీరెప్పుడు సంతృప్తిగా ఉంటే అప్పుడు 'రాజాసాబ్'ను రిలీజ్ చేయండి. కానీ, నవంబరులో వస్తుందా? వచ్చే ఏడాదా? ఇంకెప్పుడైనా? అన్నది మీడియా ద్వారా అధికారిక సమాచారం ఇవ్వండి. అభిమానులు ఇబ్బంది పెట్టరు" అని పేర్కొన్నాడు. దీనిపై మారుతి స్పందిస్తూ.. "పీపుల్ మీడియా ఫ్యాక్టరీ (నిర్మాణ సంస్థ) మీకు ఆ సమాచారం ఇస్తుంది. సీజీ వర్క్ వెరిఫికేషన్ పూర్తయిన తర్వాత నిర్మాతలు విడుదల తేదీ ప్రకటిస్తారు. ఈ ప్రాసెస్‌లో ఎన్నో అంశాలు ఇన్వాల్వ్ అయి ఉంటాయి. ఇది ఒక్కరు చేసే పని కాదు. అందుకే సమయం పడుతుంది. కాస్త ఓపిక పట్టండి. మీ అంచనాలు అందుకునేందుకు ప్రతి ఒక్కరూ కష్టపడుతున్నారు" అని చెప్పారు.

"కొంచెం టాకీ పార్ట్, కొన్ని పాటల చిత్రీకరణ మిగిలి ఉంది. మన సినిమా కోసం పలు సీజీఐ స్టూడియోలు పని చేస్తున్నాయి. ఇప్పటి వరకూ వచ్చిన కొన్ని స్టూడియో అవుట్‌పుట్ బాగుంది. ఇతర స్టూడియోల వర్క్ కూడా అలానే ఉంటుందని ఆశిస్తున్నా. సాంగ్స్ షూటింగ్స్ పూర్తికాగానే లిరికల్ వీడియోలు రిలీజ్ చేస్తాం. మా హార్డ్‌వర్క్ మీకు చూపించేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నా" అని అన్నారు.



## అవును..నేను ఒంటరినే



అవును...నేను ఒంటరినే అంటూ తమన్నా భాటియా సమాధానం ఇచ్చారు. తమన్నా వ్యక్తిగత జీవితం విషయానికి వస్తే.. ఆమె కొన్నేళ్లుగా విజయ్ వర్మతో ప్రేమలో ఉన్న విషయం తెలిసిందే. వారిద్దరూ విడిపోయినట్లు కొన్ని రోజుల నుంచి వార్తలు వస్తున్నాయి. పెళ్లి విషయంలో ఇద్దరి మధ్య అభిప్రాయ బేధాలు తలెత్తాయని, అందుకే బ్రేకప్ చెప్పేసుకున్నారని తెలుస్తోంది. అయితే, బ్రేకప్ వార్తలపై వీరిద్దరూ ఎక్కడా స్పందించలేదు. 'ఓదెల 2'ప్రమోషన్స్‌లో ఫుల్ బిజీగా పాల్గొంటున్న నటి తమన్నా తాజాగా జరిగిన ట్రైలర్ విడుదల ప్రచార కార్యక్రమంలో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. నటుడు విజయ్ పేరును పరోక్షంగా ప్రస్తావిస్తూ ఒక విలేకరి తమన్నాను ప్రశ్నించారు.దీనిపై ఆమె తనదైన శైలిలో స్పందించారు. విజయ్ అనే పేరు ఎక్కడా రాకుండా ఆమె బదులిచ్చారు. కార్యక్రమంలో తమన్నాతోపాటు- ఇతర చిత్రబృందం పాల్గొంది. ఇందులోభాగంగా ఓ విలేకరి.. మంత్రాలు, తంత్రాలు ఉపయోగించి మీరు ఎవరిమీదనైనా విజయం సాధించాలను కుంటున్నారా అని ప్రశ్నించింది. దీనిపై తమన్నా స్పందిస్తూ.. 'మంత్ర, తంత్రాలతో అలాంటిది జరుగుతుందంటే నేను నమ్మను. ఒకవేళ అదే నిజమైతే మీపై ప్రయోగిస్తా. అందరూ నా చేతుల్లో ఉంటారు. నేను చెప్పింది వింటారు. నేను ఏం చెబితే అదే రాసుకుంటారని ఆమె సరదాగా బదులిచ్చారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. విజయ్ పేరు ప్రస్తావించ డానికి కూడా తమన్నా ఇష్టం చూపించడం లేదని మాట్లాడుకుంటున్నారు. అనంతరం ఆధ్యాత్మిక జీవనం గురించి తమన్నా మాట్లాడారు. 'జీవితంలో మనకు ఎలాంటి సమస్య ఎదురైనా దానినుంచి బయట పడేందుకు ఎదుటి వ్యక్తులపై ఆధారపడాలను కుంటాం.

## అజిత్ ఇచ్చిన ధైర్యమే ముందుకు నడిపించింది



సీనియర్ నటుడు అజిత్‌ను కలిసిన తర్వాత తన జీవితమే మారిపోయిందన్నారు దర్శకుడు అధిక్ రవిచంద్రన్. ఆయన తెరకెక్కించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈసందర్భంగా ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ అజిత్‌పై ప్రశంసలు కురిపించారు. 22 ఏళ్ల దర్శకుడిగా తొలి సినిమాను తెరకెక్కించాను. ఆ తర్వాత ఓ సినిమా (అన్బానవన్ అసరాధవన్) ఫ్లాప్ అయింది. ఆ సమయంలో అజిత్ తప్ప నాకెవ్వరూ ధైర్యం చెప్పలేదు. ఆయన ఇచ్చిన మద్దతు ఎప్పటికీ మర్చిపోలేను. అప్పటినుంచి నా ఆలోచనల్లో మార్పు వచ్చింది. అప్పటితో పోలిస్తే ఇప్పుడు ఎన్నో విషయాలు తెలుసుకున్నాను. ప్రేక్షకులు ఎలాంటి సినిమాలను ఆదరిస్తారో అర్థమైంది. 'గుడ్ బ్యాడ్ అగ్లీ' తెరకెక్కించే సమయంలో ఆయన గురించి మరింత తెలుసుకునే అవకాశం వచ్చింది. ఆయన చుట్టూ ఉండే వ్యక్తులతో ఎలా వ్యవహరిస్తారో తెలుసుకున్నాను. ఆయన ఒక లెజెండ్. ఎవరినీ బాధపెట్టరు. ఎవరి గురించి చెడుగా మాట్లడరు. ఆయన కోసం ఎన్నో కాస్ట్యూమ్స్ తయారుచేశాం. వాటిని ఎంతో ఓపికగా ధరించారు' అని చెప్పారు.

అజిత్‌కుమార్ హీరోగా అధిక్ రవిచంద్రన్ తెరకెక్కించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' కోసం సినీప్రియులు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన -ట్రైలర్, పాటలు సినిమాపై అంచనాలు పెంచేశాయి. అజిత్, త్రిషల మధ్య సంభాషణలు ఆకట్టు-కునేలా ఉన్నాయి. తాజాగా ఈ సినిమాలోని 'గాడ్ బ్లెస్ యూ' అంటూ సాగే రెండో పాటను చిత్రబృందం విడుదల చేసింది.

## వరుస ఫెయిల్యూర్స్‌తో కావ్య థాపర్ సైలెంట్

గత ఏడాది బాగా హడావుడి చేసిన బ్యూటీ కావ్య థాపర్ ఈ ఏడాది సైలెంట్ అయ్యింది. ఫ్లాప్స్ ఆమె కెరీర్ పై గట్టి దెబ్బే వేశాయి. స్టార్ హీరోలతో జోడీ కట్టినప్పటికీ ఇప్పుడు ఛాన్సుల కోసం వెయిట్ చేస్తోంది. ఈ మాయ ప్రేమేమిటోతో టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన కావ్య బేబీ ఈ ఏడేళ్లలో పది సినిమాలు కూడా చేయలేకపోయింది. కోలీవుడ్, బాలీవుడ్‌లోకి స్టెప్ ఇన్ అయినా పెద్దగా కలిసి వచ్చిందీ ఏమీ లేదు. ఏక్ మిని కథ, పిచ్చైకారన్ చిత్రాల్లో మంచి ఫెర్ఫామెన్స్ చూపించడంతో టాలీవుడ్ స్టార్ హీరోలతో నటించే ఛాన్సులు కొల్లగొట్టింది కావ్య. అప్పటి వరకు ఏడాదికి ఒక్క మూవీ చేసుకుంటూ వచ్చిన భామ లాస్ట్ ఇయర్ నాలుగు సినిమాలతో పలకరించింది. రవితేజ ఈగల్, సందీప్ కిషన్ ఊరు పేరు భైరవకోన, రామ్ డబుల్ ఇస్మార్ట్, గోపీచంద్ విశ్వమ్‌లో గ్లామరస్ రోల్‌లో కనిపించింది కానీ ఊరు పేరు భైరవ కోన మినహా మిగిలివన్నీ డిజాస్టర్లు. ఈ హ్యాట్రిక్ ఫ్లాప్స్ ఆమె కెరీర్‌పై గట్టి దెబ్బేశాయి. పేలవమైన స్క్రిప్ట్స్ కావ్యను ఫేడవుటుకు దగ్గర చేశాయి. విశ్వం తర్వాత కాస్త గ్యాప్ తీసుకునేందుకు వెకేషన్స్‌కు వెళ్లిన కావ్య థాపర్ మళ్లీ కెరియర్ పై ఫోకస్ చేస్తోంది. ఓ సినిమాకు కమి-ట్టైనట్లు- టాక్. ధమాకా దర్శకుడు త్రినాథ రావు నక్కిన అప్ కమింగ్ ప్రాజెక్టులో ఓకే అయినట్లు- టీఎఫ్ఐలో బజ్ నడుస్తోంది. హవీష్ హీరోగా తెరకెక్కుతోన్న ఈసినిమా ఇప్పటికే సెట్స్ పైకి వెళ్లినట్లు- సమాచారం.

## లెనిన్‌గా వస్తోన్న అక్కినేని అఖిల్



అఖిల్ అక్కినేని హీరోగా, మురళీ కిషోర్ అబ్బురు దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'లెనిన్'. అక్కినేని నాగార్జున, సితార ఎంటర్టైన్మెంట్స్ నాగవంశీ నిర్మాతలుగా వ్యవహరిస్తున్న ఈ సినిమాకు తాజాగా 'లెనిన్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. అఖిల్ పుట్టిన రోజును పురస్కరించుకుని లెనిన్ టైటిల్ గ్లింప్స్ ను విడుదల చేశారు. ప్రేమ కన్నా ఏ యుద్ధం హింసాత్మకమైనది కాదు.. అనే ట్యాగ్‌లైన్‌తో రూపొందిన ఈ సినిమా గ్లింప్స్ చూస్తుంటే లవ్, యాక్షన్, రొమాన్స్, డివోషనల్ అంశాలతో తెరకెక్కించినట్టు- క్లియర్‌గా అర్థమవుతుది. ముఖ్యంగా తమన్ బ్యాగ్రౌండ్ స్కోర్ అదిరిందనే చెప్పాలి. ఇదిలా ఉండగా లెనిన్ టైటిల్ గ్లిమ్స్ సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. యూట్యూబ్ లో టాప్ లో ట్రెండింగ్ అవుతోంది. ఈ విషయాన్ని మూవీ టీమ్ సోషల్ మీడియా ద్వారా తెలిపింది. అఖిల్ ను మునుపెన్నడు చూడని లుక్ లో కనిపించడం అటు ఫ్యాన్స్ తో పాటు- సినీ ప్రేక్షకుల నుండి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది.

ఇక శ్రీలీల ఈ మూవీలో హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెలిసిందే. శ్రీ లీల ఈ సినిమాలో డిఫరెంట్‌గా రెండు జడలలో కనిపించింది. వరుస డిజాస్టర్స్ తర్వాత అటు అఖిల్ ఇటు శ్రీ లీల చేస్తున్న ఈ సినిమాతో సాలిడ్ హిట్ ఇస్తారని ఇరువురి ఫ్యాన్స్ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు.